بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 30.08.2019 (Telugu)**

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప బద్రి అనుచరులైన హజ్రత్ ఖతాదహ్ బిన్ ను'మాన్ అన్సారి, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మజ్'వూన్ రజియల్లాహు అన్‌హుమా సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

## సదర్ ఫజ్లె ఉమర్ ఫౌండేషన్ మర్‌హూమ్ గౌ॥ తాహిర్ ఆరిఫ్ గారి సద్గుణముల ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 30.08.2019 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మోర్డన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. బద్రి అనుచరుల ప్రస్తావనలో భాగంగా నేడు ప్రస్తావించనున్న మొదటి అనుచరుని పేరు హజ్రత్ అత్బ బిన్ మస్వూద్ హజల్లీ. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ వీరి స్వంత సోదరులు. మక్కాలో వీరు ఆరంభములోనే ఇస్లాం స్వీకరించిరి. ఎబిసీనియా వైపు రెండవ సారి వలసవెళ్లిన వారిలో వీరు కూడ పాల్గొనిరి. హజ్రత్ అత్బ బిన్ మస్వూద్ అస్‌హాబుస్సుఫ్ఫలో ఒకరు. అస్‌హాబుస్సుఫ్ఫ గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఇట్లు వ్రాసిరి. మస్జిద్‌నకు మూలకు ఒక వరండా పైకప్పుతో సహా నిర్మించబడెను. గృహము లేని పేద వలసదారుల కొరకు ఇది ఏర్పాటు చేయబడెను. వీరు ఇక్కడే వుండే వారు. ప్రజలు వీరిని అస్‌హాబుస్సుఫ్ఫ అనే వారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సహవాసములో వుంటూ ప్రార్థనలు చేయుట, పవిత్ర ఖుర్‌ఆన్ పఠనము చేయుట వీరు దివారాత్రుల పని. వీరికి ఎలాంటి ఆదాయ వనరులు లేకుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయాన వీరి అవసరాలను తీర్చేవారు. కొన్ని సార్లు తాము ఆకలితో యుండి ఈ అస్‌హాబుస్సుఫ్ఫకు వారు ఆహార పదార్థాలు పంపించేవారు. అన్సార్ కూడ సాధ్యమైనంత వరకు వీరికి అతిథి మర్యాదలు చేసేవారు. వీరి కొరకు ఖర్జూర గుచ్ఛలు తీసుకొచ్చి మస్జిద్‌లో యాలాడదీసేవారు. అయినను వీరికి కష్టాలు తప్పేవి కావు. కొన్ని సార్లు ఆకలితో వుండవలసి వచ్చేది. ఈ పరిస్థితి చాలా సంవత్సరముల వరకు కొనసాగెను. అర్వాత మదీనా జనాభా పెరిగినందున వీరికి ఆదాయ మార్గములు లభించినవి. మరి కొందరికి కేంద్ర బైతుల్ మాల్ నుండి సహాయము లభించేది.

వీరు పగలు ప్రవక్త ఆస్థానములో హాజరై హదీసులు వినేవారు. వీరిలో ఒక్కరికి కూడ ఏక కాలంలో పంచెతో పాటు పైన కప్పుకొనుటకు దుప్పటి లభించలేదు. దుప్పటినే మెడకు చుట్టుకునే వారు. అది తొడల వరకు యాలాడేది. హజ్రత్ అబూహురైరహ్ (రజి) కూడ ఈ సత్పురుషులలో ఒకరు. వారిట్లు తెలిపిరి. నేను అహ్లె సుఫ్ఫలో 70 మందిని చూచితిని. వారి దుస్తులు వారి తొడల వరకు అందేవి కావు. ఎవరైనా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు దానము పంపించినచో వారికి ఇచ్చేవారు. విందు ఆహారము వచ్చినచో వారిని పిలిపించుకొని వారితో పాటు కూర్చునేవారు. అధికంగా రాత్రి పూట ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని ముహాజిర్లు, అన్సార్లకు పంచిపెట్టేవారు. అనగా ప్రతి ఒక్కరు తమ తమ స్థోమత ప్రకారము ఒక్కొక్కరిని లేదా ఇద్దరిద్దరిని తమ వెంట తీసుకొని వెళ్ళి వారికి ఆహారము పెట్టేవారు. అహ్లె సుఫ్ఫ సంఖ్య వివిధ కాలములలో వేర్వేరుగా వుండెను. ఈ అనుచరుల సంఖ్య కనిష్టముగా 12 గరిష్టముగా 600 అని చెప్తుంటారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని చాలా ఇష్టపడేవారు. వారితో కలిసి మస్జిద్‌లో కూర్చునేవారు, వారి వెంట భోజనము చేసేవారు. వారిని గౌరవించాలని ప్రజలకు సూచించేవారు. తినుటకు ఖర్జూరములు మాత్రమే లభించుచున్నందున ఖర్జూరముల వలన మా కడుపులో మంట పుడుతుందని ఒకసారి వీరు ప్రవక్త ఆస్థానములో ఫిర్యాదు చేసిరి. వారిట్లనిరి. ఖర్జూరముల వలన మా కడుపులో మంట పుట్టుతుందని మీరంటున్నారు. మదీనా వాసుల ఆహారము ఖర్జూరములని మీకు తెలియదా? దీని ద్వారనే ప్రజలు మాకు సహకరిస్తారు. మేము దీని ద్వారానే మీకు సహకరిస్తున్నాము. అల్లాహ్ ప్రమాణము! ఒకట్రెండు నెలల నుండి అల్లాహ్ ప్రవక్త గృహములో కూడ పొయ్యి వెలగలేదు. అనగా నేను నా కుటుంబ సభ్యులు కూడ ఖర్జూరములు మాత్రమే తిని పూట గడుపుతున్నాము. సారాంశమేమనగా ఈ అనుచరులు అతి వినయముతో అక్కడే కూర్చొని వుండేవారు. వీరు చదువు నేర్చుకున్నప్పుడు ఖారి అని అనబడిరి. కావున ఇతరులకు నేర్పించుటకు కూడ వీరు పంపబడేవారు. తదుపరి కాలములో ఈ అనుచరులలోని చాలా మంది పెద్ద

పెద్ద పదవులపై నిమితులైరి.

బదర్ యుద్ధములో పాల్గొన్న అనుచరుల పట్టికలో హ్రజత్ అత్బ బిన్ మస్వూద్ పేరు సహీ బుఖారిలో గలదు. హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ఖిలాఫత్ హయాంలో హిజ్రి 23వ సం॥లో హ్రజత్ అత్బ బిన్ మస్వూద్ మదీనాలో మృతి చెందిరి. హ్రజత్ ఉమర్ వారి జనాజ నమాజ్ చదివించిరి. హ్రజత్ అత్బ బిన్ మస్వూద్ మృతి చెందినప్పుడు వారి సోదరుడైన హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ కంట తడి పెట్టుకొనిరి. మీరు ఏడుస్తున్నారా? అని ప్రజలు వారిని అడగగా వారిట్లు సమాధానమిచ్చిరి. వీరు నా సోదరులు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద నా సహచరులు. హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ తర్వాత అందరికంటే ఎక్కువ నాకు ఆప్తులు.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ ఉబాదహ్ బిన్ సామిత్. వీరు అన్సారి. బైఅతె అఖబ ఊలా, సానియాలో వీరు పాల్గొనిరి. అన్సార్ తెగలోని ఖజ్రజ్ వంశమైన బనూ ఔఫ్ బిన్ ఖజ్రజ్ నాయకులు. హ్రజత్ ఔస్ బిన్ సామిత్ హ్రజత్ ఉబాదహ్‌కు సోదరులు. హ్రజత్ ఔస్ కూడ బద్రి అనుచరులే. హ్రజత్ ఉబాదహ్ బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హ్రజత్ ఉబాదహ్ హిజ్రి 34వ సం॥లో రమ్లు, ఫలస్తీన్‌లో మృతి చెందిరి. కొందరి సమాచారము మేరకు బైతుల్ ముఖద్దస్‌లో మృతి చెందిరి. అక్కడే సమాధి చేయబడిరి. వారి సమాధి ఇప్పటికి ప్రసిద్ధి చెందినదిగా యున్నది. 72 సంవత్సరముల వయసులో వారు మృతి చెందిరి. వారు పొడుగ్గా, బలమైన శరీర ఆకృతితో పాటు చాలా అందంగా యుండేవారు. హ్రజత్ ఉబాదహ్ బిన్ సామిత్ తెలిపిన హదీసుల సంఖ్య 181 వరకుండును. అఖబ రాత్రి నాయకులలో వీరు కూడ వుండిరి.

హ్రజత్ ఉబాదహ్‌ను ఒక సారి కొన్ని దానములకు పర్యవేక్షకునిగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిరి. వారికిట్లు ఉపదేశము చేసిరి. అల్లాహ్ తఆలాతో భయపడుచుండుము. లేనిచో ప్రళయ దినమున ఒంటెను నువ్వు మోయవలసి వచ్చును. అది విలపించుచుండును లేదా ఆవును నువ్వు మోయుచుండగా అది తల్లడిల్లును లేదా మేకను నువ్వు మోయుచుండగా అది అరుచును. అనగా అవినీతికి పాల్పడరాదు. దానములను సరిగ్గా రక్షించనందుకు లేదా అందుచున్న జకాత్, దానములను నువ్వు న్యాయబద్ధంగా పంచి పెట్టనందుకు వారి రక్షణ హక్కు చెల్లించనందుకు ప్రళయ దినమున అవి నీకు భారముగా మారును. ఈ ఉపదేశము విని హ్రజత్ ఉబాద బిన్ సామిత్ ఇట్లు వేడుకొనిరి. తమరిని సత్యముతో పంపిన అల్లాహ్ ప్రమాణముగా! నేను ఇద్దరిపై కూడ పర్యవేక్షకునిగా కాలేను. ఎందుకనగా నేనెవరి భారమును మోయలేను. కావున నన్ను నియమించకుంటేనే మంచిది. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో అన్సార్‌లోని ఐదుగురు పవిత్ర ఖుర్ఆన్‌ను కూడబెట్టిరి. వారి పేర్లు ఇట్లు గలవు. హ్రజత్ మఆజ్ బిన్ జబల్, హ్రజత్ ఉబాదహ్ బిన్ సామిత్, హ్రజత్ ఉబై బిన్ కాబ్, హ్రజత్ అబూ అయ్యూబ్ అన్సారి, హ్రజత్ అబూ దర్దా.

హ్రజత్ యజీద్ బిన్ సుఫ్యాన్ సీరియా విజయం తర్వాత సీరియా వాసులకు పవిత్ర ఖుర్ఆన్ బోధించు, ధర్మము నేర్పించు శిక్షకుని అవసరమున్నదని హ్రజత్ ఉమర్‌నకు విన్నవించుకొనిరి. కావున హ్రజత్ మఆజ్, హ్రజత్ ఉబాదహ్, హ్రజత్ అబూ దర్దాను హ్రజత్ ఉమర్ పంపిరి. హ్రజత్ ఉబాదహ్ వెళ్ళి పాలస్తీనాలో నివాసముండిరి. జనాదహ్ ఇట్లనిరి. నేను హ్రజత్ ఉబాదహ్ వద్దకు వెళ్లగా వారికి ధర్మ అవగాహన పూర్తిగా వున్నట్లు నేను వారిని గమనించితిని. ముస్లిములు సీరియా దేశమును జయించినప్పుడు హ్రజత్ ఉబాదహ్, వారి సహచరులు హ్రజత్ మఆజ్ బిన్ జబల్, హ్రజత్ అబూ దర్దాను ప్రజలకు పవిత్ర ఖుర్ఆన్ బోధించుటకు, ధర్మము నేర్పించుటకు హ్రజత్ ఉమర్ సీరియా పంపించిరి. హ్రజత్ ఉబాదహ్ పాలస్తీనా చేరుకొని. అక్కడ అమీర్ ముఆవియా వీరితో ఒక విషయములో విభేదించిరి. దానిని హ్రజత్ ఉబాదహ్ అయిష్టపడిరి. ఈ విషయము వలన హ్రజత్ ఉబాదహ్‌తో ముఆవియా దురుసుగా మాట్లాడిరి. కావున నేను మీతో ఒకే దేశములో వుండలేనని హ్రజత్ ఉబాదహ్ మదీనా వచ్చేసిరి. నువ్వు ఇక్కడికి ఎందుకు వచ్చినావని హ్రజత్ ఉమర్ వారిని అడిగిరి. హ్రజత్ ఉమర్‌నకు సంఘటన మొత్తం హ్రజత్ ఉబాదహ్ వివరించిరి. హ్రజత్ ఉమర్ ఇట్లనిరి. నవ్వు తిరిగి నీ ప్రాంతానికి వెళ్లిపో. నువ్వు లేదా నీ లాంటి వ్యక్తులు లేని దేశమును అల్లాహ్ చెదరగొట్టును. కావున నువ్వు అక్కడికి చేరుకొనుట తప్పనిసరి. హ్రజత్

ఉబాదహ్‌పై నీకెలాంటి అధికారము లేదని హజ్రత్ ముఆవియాకు కూడ ఉత్తరము వ్రాసి పంపిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ ఉబాదహ్ గురించి ఇంకా కొన్ని విషయములున్నవి. వాటిని రాబోవు ఖుత్బాలో ప్రస్తావింతును.

ఇప్పుడు నేను ఒక మర్‌హూమ్ (మృతుని) గురించి ప్రస్తావించదలచితిని. వారి జనాజ ఇక్కడ వున్నందున వారి జనాజ కూడ చదివింతును. గౌ॥ తాహిర్ ఆరిఫ్ గారు బాధాకరమైన వ్యాధిని ఓర్పుతో ఎదుర్కొని 26 ఆగస్టు తేదీన అస్తమించిరి. اناللهواناالیه‌راجعون వారికి క్యాన్సర్ వ్యాధి సోకెను. ఆ బాధను వారు చాలా సహనముతో భరించిరి. గతములో వీరు ప్రభుత్వ అధికారిగా యుండిరి. అనంతరం నేను వారిని సదర్ ఫజ్లె ఉమర్ ఫౌండేషన్‌గా నియిమించితని. గౌ॥ తాహిర్ ఆరిఫ్ గారు 13 ఫిబ్రవరి 1952 తేదీన జన్మించిరి. గౌ॥ తాహిర్ ఆరిఫ్ గారి తండ్రి ముహమ్మద్ యార్ ఆరిఫ్ గారు ముబల్లిఘె సిల్సిలగా యుండిరి. వారు ఇంగ్లాండ్‌లో ముబల్లిఘ్‌గా సేవలందించు అనుగ్రహము పొందిరి. వీరి తండ్రి ముహమ్మద్ యార్ ఆరిఫ్ గారు నాయిబ్ ఇమామ్ మస్‌జిద్ లండన్‌గా కూడ యుండిరి. రబ్వాలో నాయిబ్ వకీలుత్తబ్షీర్ తహ్‌రీకె జదీద్‌గా కూడ యుండిరి. గౌ॥ మౌలానా ముహమ్మద్ యార్ ఆరిఫ్ గారు గొప్ప సంవాదిగా, మంచి విద్యావంతునిగా పేరు గాంచిరి. తాహిర్ ఆరిఫ్ గారి తల్లి గౌ॥ ఇనాయత్ సురయ్యా బేగం గారు. వారి తాత (దాద) హజ్రత్ చౌధ్రి గులాం హుసేన్ భట్టి గారు సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు. తాహిర్ ఆరిఫ్ గారు చాలా విద్యాసక్తి కలిగి వుండిరి. గొప్ప సాహితీవేత్తతో పాటు కవిగా కూడ వుండిరి. వారు చాలా పుస్తకములు కూడ రచించిరి. వారి రెండు కవిత్వ సంకలనములు ప్రసిద్ధి చెందినవి. వారు దచువుకొనుటకు ఇంగ్లాండ్ వచ్చినప్పుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ ఆదేశముతో చౌధ్రి రషీద్ గారు ఆంగ్లములో పుస్తకములు రచించినప్పుడు వీరు వారికి సహకరించిరి.

అల్లాహ్ తఆలా కృపానుసారము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకముల పఠన పట్ల వీరు అమితాసక్తి కలిగి వుండిరి. ఏదో ఒక పుస్తకము వారు తప్పక చదువుచుండేవారు. క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్ఆన్ పఠించేవారు, దాని గురించి ఆలోచించేవారు. క్రమం తప్పకుండా తహజ్జుద్ కొరకు నిద్రలేచి తహజ్జుద్ నమాజ్ చదివేవారు. జమాఅత్ సేవల కొరకు ఎల్లప్పుడు హాజరయ్యేవారు, అభయులు. విశాల పఠణము కలిగి వుండిరి, గొప్ప మేధావి. అహ్మదియ్య ఖిలాఫత్ పట్ల చాలా స్వాభిమానము కలిగి వుండిరి. వినయులు, వీరులైన అహ్మదీ. అహ్మదియ్య ఖిలాఫత్ నకు గట్టి సహాయకులుగా వుండుటకు జీవితాంతం కృషి చేసిరి. జమాఅత్ విశ్వసనీయత కలిగిన సేవకునిగా వుండిరి. ఈ ప్రయత్నములో అల్లాహ్ తఆలా వారికి సఫలము అందించినట్లు నేను చూచితిని. వీరు నా క్లాస్ మేట్ (తోటి విద్యార్థి). బాల్యము నుండి కళాశాల కాలము వరకు వీరు నాకు తెలుసు. అప్పటి నుండే విద్య పొందాలనే చాలా ఆసక్తి యుండెను. మంచి డిబేటర్‌గా కూడ వుండిరి. కళాశాల చర్చలో పాల్గొనేవారు. అద్భుత ఉపన్యాసకులు. జమాఅత్ సేవకులు, జీవిత సమర్పితులను వారు చాలా గౌరవించేవారనే విషయము కూడ ఇచట ప్రస్తావించదగ్గది. అహ్మదీ మిత్రుల సముచిత సహాయము కొరకు ఎల్లప్పుడు సిద్ధంగా వుండేవారు. ఫజ్లె ఉమర్ ఫౌండేషన్‌లో వీరు 2014 సం॥ నుండి సేవలందించుచున్నారు. అప్పుడు వారిని నేను డైరెక్టర్ ఫజ్లె ఉమర్ ఫౌండేషన్‌గా నియమించితిని. అనంతరం 2017 సం॥లో ఫజ్లె ఉమర్ ఫౌండేషన్ అధ్యక్షులైన చౌధ్రి హమీద్ నస్రుల్లాహ్ ఖాన్ గారు మృతి చెందిన తర్వాత వీరిని ఫజ్లె ఉమర్ ఫౌండేషన్‌నకు అధ్యక్షునిగా నియమించితిని. చివరి వరకు వీరు ఫజ్లె ఉమర్ ఫౌండేషన్ అధ్యక్షులుగా యుండిరి. వీరికి భార్య అనీసా తాహిర్ గారు, కుమారుడు ఇస్ఫందర్ యార్ ఆరిఫ్, ముగ్గురు కుమార్తెలు తయ్యిబహ్ ఆరిఫ్, అజీజ ఔజ్, బినా తాహిర్ ఆరిఫ్ గారున్నారు.

వీరి కుమార్తె తయిబహ్ ఆరిఫ్ గారిట్లు వ్రాసిరి. మా తండ్రి కీ॥ శే॥ తాహిర్ ఆరిఫ్ గారిని అల్లాహ్ తఆలా ఉన్నత ప్రాపంచిక పదవితో సత్కరించెను. కాని వారు తాను ఒక అహ్మదీయునిగా చాలా ధైర్యము, స్వాభిమానముతో నిలిచిరి. చాలా నిజాయతిపరడైన, నమ్మదగ్గ అధికారిగా యుండిరి. ధర్మమునకు ప్రాధాన్యతనిచ్చేవారు. అల్లాహ్‌ను నమ్ముకునే వారు, నిరాడంబరత గల వ్యక్తి. వారు అల్లాహ్, అతని ప్రవక్త పట్ల ప్రగాఢ ప్రేమ కలిగి వుండిరి. వారు ఎల్లప్పుడు న్యాయ పక్షాన నలిచేవారు, మృదు స్వాభావికులుగా వుండిరని మా తల్లి చెప్తారు. చిన్నా పెద్దా, ధనికులు, పేదలు అని చూడకుండా పదవిని లెక్క చేయకుండా ప్రతి ఒక్కరితో మంచిగా వ్యవహరించేవారు. కొందరు

బంధువులు ఉద్రేకమునకు లోనై వ్రాస్తారు. కాని వీరి గురించి వ్రాసినటువంటి విషయములన్నియు సత్యమే. ఎందుకనగా వీరు నాకు వ్యక్తిగతంగా తెలుసు.

ముబారక్ సిద్ధీఖీ గారిట్లు వ్రాసిరి. కీ॥ శే॥ తాహిర్ అరిఫ్ గారి స్వభావములో అతి వినయము, నిరాడంబరత యుండెను. వర్తమాన ఖలీఫా పట్ల అతి అభిమానము, విధేయత కలిగి వుండిరి. చాలా గొప్ప స్థాయి గల కవి, సాహితి వేత్త. తమకు ఇష్టమున్న ఒక పంక్తి వినిపించమని నేనొక సారి వారిని కోరగా ఖిలాఫత్ పట్ల గల అభిమానముతో కూడిన ఈ పంక్తిని వారు వినిపించిరి.

ఓ యజమాని నీ దాసుడు ఎప్పుడైనా నీ వద్ద వున్నప్పుడు
మీ పాదముల క్రింద వుండే గడ్డిగా నా శరీరము మారు గాక!

ఒక రోజు ఒక ఆప్యాయతతో కూడిన సందర్భమున నేను వారితో ఇట్లంటిని. అల్లాహ్ తఆలా ప్రతి అహ్మదీని ఏదో ఒక రకంగా సత్కరించెను. మిమ్ములను పోలీస్ శాఖలో ఉన్నత పదవితో సత్కరించెను. బదులుగా వారిట్లనిరి. ఇంత కంటే గొప్ప సత్కారము నేను అహ్మదీని. నేను వర్తమాన ఖలీఫాకు క్లాస్ ఫెలోగా కూడ వుంటిని. ఇది నాకు మహా గొప్ప సత్కారము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. విద్యార్థి దశలో చాలా విచ్చలవిడిగా మాట్లాడుకుంటారు. కాని హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్(రాబె నన్ను నాజిర్ ఆలాగా నియమించినప్పటి నుండే నాతో మంచి మర్యాద, గౌరవముతో వ్యవహరించడం మొదలు పెట్టిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు ఖిలాఫత్ తర్వాత వినయ, విధేయతలో చాలా ముందెకెళ్ళిరి.

అల్లాహ్ తఆలా వీరిని కరుణించి క్షమించుగాక! వీరి స్థాయి అంతస్థులను పెంచుగాక! వీరి పిల్లలు సంపూర్ణ విశ్వసనీయతతో జమాఅత్, ఖిలాఫత్‌తో సంబంధము కలిగి వుందురు గాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ............................................. | ............................................. |
| ............................................. | ............................................. |
| ............................................. | ............................................. |
| ............................................. | ............................................. |